తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
10 మే 2025
పేజీలు : 8
Follow :



# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్,మే 9(జనంసాక్షి):**
అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలో శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లక్కారం క్యాంప్ ఆఫీస్‌లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవనంకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ , ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వీర జవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బంజారా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో సాగుతున్న భీకర పోరులో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదని అన్నారు. దేశ సరిహద్దులో దేశ రక్షణకై ఆయన చూపిన ధైర్య సాహసాలు గర్వకారణమని కొనియాడారు. వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ మోతిలాల్ నాయక్, నాయకులు జీ.మోతీలాల్ నాయక్,సైదా నాయక్, లింగా నాయక్, మంగ్తా నాయక్,మంగ్యా నాయక్, రాములు నాయక్, శ్రవణ్ నాయక్, దశరథ నాయక్, బిక్షం నాయక్, సేవ్యా నాయక్, దస్రు నాయక్, రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, వాసు, దిలీప్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఆత్మకూర్(ఎస్) మండలం బొప్పారం గ్రామానికి చెందిన గోపగాని రవికుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసి శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా నడుచుకుంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కొరకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నాయ కత్వంలో వారి సూచనలతో పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు కందాల రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు వెళ్లే దారి ఆక్రమణ..

# రైతుల ఫిర్యాదు..

### సుమారు 300 మంది రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

### చట్టంలోని లుసుగులు తమకు చుట్టాలుగా మల్చుకున్న అక్రమార్కులు..

**మర్రిగూడ, మే 9 (జనంసాక్షి):**
పొలాలకు వెళ్లే దారి ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని మర్రిగూడ తాసిల్దార్ కు రైతుల ఫిర్యాదు.. మర్రిగూడ మండలంలోని రాజపేట తండా గ్రామపంచాయతీ, వట్టిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 280 గాడ్ డొంక నుండి సుమారు 300 మంది రైతులు వ్యవసాయ భూములకు పూర్వం నుండి వ్యవసాయ భూములకు డొంక దారి నుండి వెళ్ళి వ్యవసాయ పనులు చేసుకునేవాళ్లు కొందరు అక్రమార్కులు అక్రమంగా ఆక్రమించి వ్యవసాయ భూములకు వెళ్ళకుండా కలు వెంకట్ రెడ్డి మరియు పాల్వాయి ప్రవీణ్ కుమార్ వీళ్లు ఇద్దరు కలిసి ఆక్రమించారని కలు వెంకట్ రెడ్డి డొంక జాగను ఆక్రమించి తన అధీనం లో ఉంచుకున్నాడని పాల్వాయి ప్రవీణ్ కుమార్ డొంక దారిని తన వ్యవసాయ భూమీ లో కలుపుకున్నాడని డొంక దారిని నుండి వ్యవసాయ భూములకు దాదాపు గా 300 మంది రైతులు ఆధార పడి ఉన్నారని రైతుల మీద దయ ఉంచి మా తాత తండ్రుల నుంచి నడిచే ఆ డొంక ను దారిని రైతులకు ఇవ్వాలని మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్ కు శుక్రవారం రైతులు ఫిర్యాదు చేశారు,



# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## గులాబి కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

**భద్రాచలం మే 09 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ నాయకత్వంలో పదుల సంఖ్యలో బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగి, శ్రీరంగం భార్గవ్, వ్యాపార వేత్తలు బచ్చు శ్రీనివాస్, కుంచాల సదానందం, కొనకల్ల వేణుగోపాల్, న్యాయవాదులు పాపినేని రాజహంస, మల్ల సత్యనారాయణలతో పాటు పలువురు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా మిగతా 2లో





# అర్హులకు అందని సంక్షేమ ఫలాలు..

- ప్రభుత్వం మారిన మంజూరు కానీ రేషన్ కార్డులు, పింఛన్లు
- రాజకీయ జోక్యంతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు
- మచ్చ వెంకటేశ్వర్లు
- ఎండిఓ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా





**భద్రాచలం మే 09 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేస్తామని అన్నారు. అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో అన్ని వార్డులలో సర్వే నిర్వహించామని, వచ్చిన సమస్యలను ప్రజలను కదిలించి వారి సమక్షంలోనే అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పద్ధతుల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని, అనర్హులకు ఇల్లు మంజూరు అవుతున్నాయన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఫింఛన్లు కొత్తగా ఇవ్వలేదని, ప్రభుత్వం మారిన అదే పరిస్థితి కొనసాగుతోందని నేటికీ కొత్త రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు కాకపోవటం దారుణమన్నారు. అనేకమంది పేదలకు ఫ్రీ కరెంటు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదన్నారు. భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా కరకట్ట ఎత్తు పెంచి పొడిగించి పటిష్ట పరచాలని అందుకు జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు కృషి చేయాలన్నారు. సుభాష్ నగర్ శివారులో పొడిగిస్తున్న కరకట్ట పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో శివారు కాలనీలలో కరెంటు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలన్నారు. రామాలయం దగ్గరలో కరకట్టపై చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, నాదెళ్ల లీలావతి, ఉస్తేలా జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్, డి రాఘవయ్య, కొలగాని రమేష్, డి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ... పుర ప్రముఖులు పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పురోగతికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రముఖులు మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు విధేయతతో చిత్తశుద్ధితో పార్టీకి పనిచేస్తామని, రానున్న కాలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి మా ప్రాంతాన్ని గులాబీమయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వర రావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథా లయం మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ డివిజన్ నాయకు లు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బిఆర్ఎస్ మండల కన్వీనర్ సునీల్ కుమార్, వుడత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెర్పు సంస్థ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన

**భువనగిరి టౌన్, మే 9 (జనంసాక్షి)**
సెర్పు సంస్థ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన శిక్షణ ఈరోజు పెన్షనర్ భవన్ లోసెర్ప్ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై గ్రామంలో పనిచేసే సిబ్బందికి వాలంటీర్స్ కి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ ఈశ్వర్ లక్ష్మి గ సోషల్ కన్సల్టెంట్ హైదరాబాద్ చే ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా పని ప్రదేశంలో జరిగే లైంగిక వేధింపుల చట్టం (పోక్సో) కోసం చెప్పడం జరిగింది. ఈ చట్టం నీ ఎప్పుడు ఎలా ఉపయోగించుకోవాలి పనిచేసే చోట కావాలని తాకిన ఆమె అందం గురించి మాట్లాడిన మరియు జీతం ఆశ ఎక్కువ చూపి కోవాలని చూసిన ఇది అంతా పని ప్రదేశంలో లైంగిక వేధింపుల క్రిందకు వస్తుంది దీని కోసం దీనికోసం పదిమంది మహిళలు పనిచేసే చోట కచ్చితంగా కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.అదేవిధంగా పోక్సో(pocso. Act) చట్టం కోసం మాట్లాడుతూ ఇప్పుడు క్రొత్త అమెండ్మెంట్ ప్రకారం మగపిల్లాడికి,ఆడపిల్లలకి 18 సంవత్సరాల లోపు అందరికీ వర్తిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెర్పు సిబ్బంది సరిత, రాజేష్, కవిత, కృష్ణవేణి ,శోభ ,మరియు గ్రామస్థాయి వాలంటరీస్ పాల్గొనడం జరిగింది.






# ఇందిరమ్మ ఇండ్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్టీవో రాజేంద్ర గౌడ్

**కల్లూరు మే 09 (జనంసాక్షి)**
కల్లూరు మండల పరి ధిలోని కప్పల బంధం గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన గృహాల జాబితా ను క్షేత్రస్థాయిలో ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ శుక్రవారం పరిశీలించా రు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కప్పల బంధం గ్రామానికి మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాలోని పేర్లు ప్రకారం గ్రామంలో స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి సూపర్ చెక్ చేసినట్లు ఆర్ డి ఓ ఎల్ రాజేంద్ర గౌడ్ తెలిపారు.



# పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం

**కల్లూరు మే 09 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి బడిబాట కార్యక్రమం లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత ఆధ్వర్యంలో మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలను గ్రామాలను సందర్శించి ఆయా పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ తో కలిసి క్యాంపెయిన్ శుక్రవారం నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్త బోడి మల్లె,ఎంపీ యుపిఎస్ లక్ష్మీపురం, ఎంపీపీ ఎస్ కప్పల బంధం గ్రామాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేరే విధంగా వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## శుక్రవారం సాయంత్రం ఘనంగా అంకురార్పణ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు, కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో 108 కలశములతో ఉత్సవ ఆరంభ తిరుమంజన స్నపనం నిర్వహించి, అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభం చేశారు.నేటి ఉదయం 10 గంటలకు యాగశాలలో అగ్నిప్రతిష్ఠ నిర్వహించనున్నారు.పదిన్నర గంటలకు ధ్వజరోహణ నిర్వహించి, గరుడ ముద్ద ప్రసాదం అందజేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



# ఆపరేషన్ సింధుర్ విజయవంతం మోదీ కి పాలాభిషేకం

**బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యం లో భారత ప్రధాని నరేంద్ర మోదీ కి పాలాభిషేకం ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ**

**చింతకాని , మే 09 (జనంసాక్షి):**
చింతకాని మండలం నాగులవంచ మెయిన్ సెంటర్లో మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధుర్ విజయవంతం సందర్భంగా మోదీ కి పాలాభిషేకం చేసారు.ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశంలోని పహాలాగర్ టూరిస్ట్ ప్రదేశంలో అక్రమంగా చొరబడి అమాయకులైన గౌరవ టూరిస్ట్ ప్రజలను చాలా గోరాతి ఘోరంగా తుపాకులతో కాల్చి చంపడం జరిగింది. దానికి ప్రతీకారంగా మన భారత సైన్యం నరేంద్ర మోడీ ఆదేశాలు మేరకు ఆపరేషన్ సింధూరు పేరిట పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడి చేసి విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా, అలాగే భారత సైన్యానికి అన్ని విధాల విజయం



కలగాలని భారత దేశ ప్రజలందరూ సమీక్షంగా ఉండాలని ప్రధాని మోడీ కి, భారతమాత ఫోటోకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం లో చింతకాని మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన పోరాట యోధుడు : బి.ఎన్.రెడ్డి

## తెలంగాణసాయుధ పోరాటాన్ని ఉగ్రూతలూగించిన ముద్దుబిడ్డ

## మద్ది కాయల అశోక్.. ఎం సి పి ఐ యు. జాతీయ ప్రధాన కార్యదర్శి

## తుంగతుర్తి లో ఘనంగా వర్ధంతి వేడుకలు..







**తుంగతుర్తి మే 9 (జనంసాక్షి)**
భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తన జీవితాంతం ప్రజా ఉద్యమాన్ని చేపట్టి ప్రజల హృదయాల్లో నిలిచిన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చేసిన సేవలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలుస్తాయని ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి 17 వర్ధిల్లు సందర్భంగా వారి అభిమానులు తాటికొండ సీతయ్య పూస పెల్లి సహకారంతో ఏర్పాటుచేసిన స్మారక స్థూప ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారూ. భారత విప్లవ ఉద్యమానికి ఎర్రజెండానందించి,తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి ఆయుధాన్ని చేపట్టి,ప్రజా ఉద్యమాన్ని కదం తొక్కించి,వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి,ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచిన కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి సేవలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు సేవలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలుస్తాయని ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ అన్నారు. నాడు పూర్వా భూస్వామ పెత్తందారులకు వ్యతిరేకంగా పేద ప్రజలను సమైక్యపరిచి వారి హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడని అన్నారు ముఖ్యంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా తుపాకు పట్టి గెరిల్లా పోరాటం చేసి ఈ ప్రాంత ప్రజలను చైతన్యవంతులుగా చేశాడని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ప్రజా నాయకుడు,పీడిత తాడిత జన విముక్తి కోసం,గడిని విడిచి గన్ను పట్టిన త్యాగధనుడు, అని కొనియాడారు.అసమాన ధైర్యసహసాలతో ,నైజాం పాలనకు గోరి కట్టి,రజాకారుల దౌర్జన్యాలకు పాడెకట్టి,వందలాది గ్రామాలను విముక్తి చేసి,వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన వీరుడు బి.యన్.రెడ్డి అని అన్నారు. భీమ్ రెడ్డి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వకు భీమ్ రెడ్డి పేరు నామకరణం చేయాలని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బీఎన్ విగ్రహం ఏర్పాటు చేయాలని పాఠ్యపుస్తకాలలో భీమ్ రెడ్డి జీవిత చరిత్రను పొందుపరచాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాజీ జడ్పీటీసీ తాటి విజయమ్మ టిఆర్ఎస్ జిల్లా నాయకులు రాములు గౌడ్ మల్లు కపోతం రెడ్డి మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, కొత్తగట్టు మల్లన్న వరికుప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రికను సన్మానించిన ఎమ్మెల్యే





**మిర్యాలగూడ మే 9 (జనంసాక్షి)**
సరస్వతి దేవి కటాక్షం ఉంటే ఆర్థిక ఇబ్బందులనైన అధిగమించి విద్యా,జ్ఞానం,సృజనాత్మకను సాధించ వచ్చని నిరూపించారు ఈ విద్య కుసుమాలు. మండల పరిధిలోని బోత్తలపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి నాగేశ్వరరావు కూతురు సరస్వతి పుత్రిక పోలేపల్లి సౌశీల్యరాణి నిరూపించింది. నాగేశ్వరరావుకు మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. తన కుమార్తెను బొత్తలపాలెంలోని ఆదర్శ మోడల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం బైపిసిలో చేర్పించడం జరిగింది. మొదటి నుండి చదువులలో చురుకుగా ఉన్నటువంటి సౌశీల్య రాణి గత కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపీసీ మొదటి సంవత్సరంలో 433/440 మార్కులను సాధించి మంచి ర్యాంకును సాధించడం జరిగింది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి తెలియజేయడం జరిగింది. మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థి సౌశీల్యరాణిని మరియు తండ్రి నాగేశ్వరరావును ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు చేయూతన అందించేందుకు ముందు ఉంటుందని విద్యార్థులకు నా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.



నాగేశ్వరరావుకు ఇద్దరు కుమారులు, కుమార్తెలు వారందరినీ బొత్తలపాలేం మోడల్ కళాశాలలను చదివించడం జరిగింది. వారి కుమారులు అజయ్(ఐఐఐటీ బాసరలో)అభినవ్ సంజయ్(ఐఐఐటీ బాసరలో) సీట్లు సాధించడం జరిగింది. అదేవిధంగా పెద్ద కుమార్తె సిరివెన్నెల బైపీసీలో 942 మార్కులు సాధించడం జరిగింది. ప్రస్తుతం నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవడం జరుగుతుంది. ఎన్ని ఒడిదుడుకులైన ఎదుర్కొని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నాగేశ్వరరావు తన కుమారులు, కుమార్తెలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి మంచి మార్కులు సీట్లు సాధించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది. ఏది ఏమైనా ఎప్పటికీ ర్యాంకులు సాధించే మంచి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రభుత్వం చేయూతనందించాలని వారు కోరారు.

**ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి.**
పట్టుదలతో ప్రయత్నం సాధిస్తే సాధించని ఏది ఉండదని ఆయన అన్నారు. సౌశీల్యరాణి నిరంతరం పట్టుదలతో శ్రమించే ఇన్ని మార్కులు సాధించడం జరిగిందని భవిష్యత్తులో ఇంకా మంచి మార్కులు సాధిస్తుందని తల్లిదండ్రులకు కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తుందని తెలియజేశారు.




సూర్యాపేటలోని ముత్యాలమ్మ గుడి బజార్ లో.. ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

# ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు

## సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం పటిక అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు

**దేవరకొండ, మే 09(జనంసాక్షి)**
దేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లి మండలం లోని మేఘ్య తండా, ఆంబోతు తండా,బండమీది తండా, పానీ తండా గ్రామాలలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరకు ఏసీతో పాటు దేవరకొండ ఎక్సైజ్ శాఖ వారు శుక్రవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,ఇందులో నలుగురు అరెస్టు అయ్యారని తెలిపారు.ఇట్టి దాడుల్లో47 లీటర్ల అక్రమ డిస్టిల్డ్ (ఐడీఎల్) మద్యాన్ని 600 లీటర్ల బెల్లం వాష్ని ధ్వంసం చేశారని తెలిపారు.గుడుంబా, సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం పటిక అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు.





కొండమల్లెపల్లి మండలంలోని గుడి తండాకు చెందిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ కుమారుడు అఖిల్ బాబు లావణ్యల వివాహ రిసెప్షన్ శుక్రవారం ప్రేమ్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టివిఎన్ రెడ్డి, ఎల్గురి వల్లపు రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామావత్ దస్రు నాయక్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి, హెచ్చ శ్రీకాంత్, నాయిని శ్రవణ్ రెడ్డి, రామావత్ తులసిరామ్ లతోపాటు వివిధ పార్టీల ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.

జనంసాక్షి @ కొండమల్లేపల్లి.




## ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి

**చింతపల్లి మే 09(జనంసాక్షి)**

ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించి విక్రయాలు చేయాలని దేవరకొండ ఏడీఏ శ్రీ లక్ష్మి సూచించారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో నందు ఎరువుల డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందుబాటులో ఉంచాలని అలాగే విత్తనాలు,ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు,ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించారు. కాటన్ సీడ్ ప్యాకెట్ ఎమ్మార్పీ రేట్ 901 రూపాయలు మరియు వ్యవసాయ శాఖ అధికారి ఫోన్ నెంబర్ తో ఫ్లెక్సీలను ఎరువుల దుకాణాల ముందు పెట్టాలని సూచించారు. దేవరకొండ ఏవో రవి కుమార్ ,ఏఈవోలు మౌనిక, ప్రియాంక , డీలర్లు పూల యాదయ్య, వెంకటయ్య, ప్రసాదు, శ్రీశైలం, శ్రీనివాస రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన గుత్తా...

దేవరకొండ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ - సత్యమ్మ దంపతుల కుమారుడు నక్క అన్వేష్ యాదవ్ - అనూష ల వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రజా ప్రతినిధులతో, రాజకీయ నాయకులతో కలిసి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.

జనం సాక్షి @ దేవరకొండ

# ఆకట్టుకున్న చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు

**మధిర, మే 9 జనంసాక్షి:**



ఖమ్మం జిల్లా మధిర పట్టణం లో పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన కళాసాధన నృత్య కళానికేతన్ నందు గత 90 రోజులుగా కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు మొట్ట మొదటిసారిగా మధిర పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న 16 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణ వేదికపై అరంగేట్రం చేయడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకోగా వారికి ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రాల రామారావు, ప్రమీల దంపతులు, జిల్లా రంగస్థలం కళాకారుల సమైక్య అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మల్లాది వాసు సవిత దంపతుల చేతులు మీదుగా చిన్నారులకు బహుమతులను అందజేసి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాసాధన నృత్య కళానికేతన్ ఆర్గనైజర్, కొరియోగ్రాఫర్ కళ్యాణపు నాగరాజు, మహేశ్వరి స్థానిక ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి ఉత్సవాలు

### మూడు రోజుల పాటు జరుగనున్న ఉత్సవాలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, ఉండ్రుగొండ గిరిదుర్గ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే లక్ష్మీనరసింహస్వామి వారి మహోత్సవాలను జయప్రదం చేయాలని ఉండ్రుగొండ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణకుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఆదూర్తి రామయ్య కోరారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవాలయంలో నేటి నుంచి ఈ నెల 12 వరకు జరిగే ఉత్సవాల కరపత్రంను ఆవిష్కరించి మాట్లాడారు.నేటి సాయంత్రం 5 గంటలకు సంతోషిమాత దేవాలయం నుంచి నగర సంకీర్తన, శోభాయాత్రను నిర్వహించ నున్నట్లు తెలిపారు. 11న నరసింహస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక ఆరాధనలు, సాయంత్రం 5 గంటలకు స్తంభోద్భవ స్తోత్ర పారాయణం, రాత్రి 8 గంటలకు వెన్నల కాంతిలో కళ్యాణోత్సవం, 12న సోమవారం వైశాఖ పూర్ణిమ సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీసుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి బంధకవి కృష్ణమోహన్, ఉండ్రుగొండ గిరిదుర్గ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, ఉపాధ్యక్షులు రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్,సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, గుండా శ్రీనివాస్, నూక వెంకటేశం గుప్తా, గోపారపు రాజు, దేవరశెట్టి సోమయ్య, పబ్బ ప్రకాష్, అబ్బురి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటసాయి నగర్‌లో ప్రారంభమైన గ్రామదేవతల ప్రతిష్ట

**కారేపల్లి,మే09(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం శ్రీవెంకటసాయినగర్‌లో నూతనంగా గ్రామదేవతల ప్రతిష్టకు కాలనీ వాసులు పూనుకున్నారు. దానిలో భాగంగా శుక్రవారం పూజలను వేదపండితులు ప్రారంభించారు. కాలనీ వాసులతో సామూహిక కుంకుమార్చనలు, హోమాలు జరిపారు. కాలనీలో బొడ్రాయి(నాబిశీల), ముత్యాలతల్లి, శ్రీ అంజనేయ స్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్టకు కమిటీ అధ్యక్షకార్యదర్శులు చందావత్ లక్ష్మన్, కల్తి భాస్కర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈనెల 11వ తేదిన గ్రామదేవతలతో పాటు అంజవేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ట జరపున్నట్లు తెలిపారు. 12వ తేదిన గ్రామదేవతలకు బోనాల సమర్పణ నిర్వహిస్తుమని కమిటీ తెలిపింది. కాలనీ వాసులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా గ్రామదేవతల ప్రతిష్టకు చందాలు వేసుకోని నిర్వహించుకోవటంతో కాలనీ వాసులను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు నగేశ్, రాంబాబు, రామారావు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉపాధి పై కోతలు

### 20న జరిగే గ్రామీణ బంద్ పాటిద్దాం - వ్యకాస

**కారేపల్లి, మే 09 (జనంసాక్షి) :**



వ్యవసాయ పనులు లేని సమయంలో పేదల జీవనానికి ఇబ్బంధులు ఉండవద్దని ఉద్దోశంతో వామపక్షాల నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉపాధీ హామీ పథకాన్ని తీసుకవచ్చి పేదల జీవితాల్లో వెలుగునింపిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలంలోని ఉపాధీ పనుల వద్దకు సార్వత్రిక సమ్మెపై వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఎంతో ఉపయోగమైన ఉపాధీ పథకంకు ఏడాదికేడాది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులతో కోత విధిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పేదల కంటే బడా కార్పొరేట్ సంస్థలే ముఖ్యంగా ఆ సంస్థలకు ప్రజల సొమ్మును దోచి పెడుతున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులు కాలరాయటం, రైతులకు గిట్టుబాటు ధర రాకుండా నల్లచట్టాలు చేయటం వంటివి చేస్తున్న కేంద్రంపై పోరాటాలతో ఒత్తిడితెద్దామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 20న అన్ని కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగ సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భాగస్వాములై గ్రామీణ బంద్‌ను పాటిద్దామన్నారు. ఈకార్యక్రమంలో రమేష్, మల్లమ్మ, వెంకటమ్మ, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్కు మద్దతుగా టిడిపి ఆధ్యంలో ర్యాలీ

**మధిర, మే 9 జనంసాక్షి:**

పహాల్గం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా టిడిపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించి స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు.మధిర నియోజకవర్గ టిడిపి పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు పెను సవాలుగా వారి ఎందరో అమాయక ప్రజలను బలిగొంటున్న ఉగ్రవాదాన్ని అంతమొందించేది భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదులపై దాడులు చేయటం హర్షనీయమని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వ రు గుత్తా సీతయ్య గారు,నాయకులు చేకూరి శేఖరబాబు వేమూరి సునీల్ కుమార్ మల్లాది హనుమంతరావు మర్నీడు పుల్లారావు చెరుకూరి కృష్ణారావు వంగాల రామకోటి గద్దల ప్రకాశరావు కోనేరు రాణి మన్నెపల్లి రత్నకుమారి పార్వతి తదితరులు పాల్గొన్నారు.




సూర్యాపేటలో...తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ భీంరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు

## మత్తుకు మాదకద్రవ్యాలకు యువత బానిసే కావద్దు

**సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్..**

**తుంగతుర్తి ఏప్రిల్ 9 (జనంసాక్షి)**

యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలు పై కళాజాత నిర్వహించి మాట్లాడారు యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు బానిసలు కవద్దు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని అన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని అని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు సన్న బియ్యం పథకం “భూ భారతి” చట్టం పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా నిషేధం పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## టయోటా మోటార్ షోరూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**కొండమల్లేపల్లి, మే 8**
**( జనంసాక్షి ):**

ఉద్యోగ, వ్యాపారస్తులు, వివిధ రంగాల కార్యాలయాలలో పనిచేస్తున్న వ్యాపారవేత్తలు, రియల్టర్స్, బిల్డర్స్ లకు వాహన ప్రియులకు టయోటా మోటార్స్ మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టోయోటా మోటార్ షోరూంను నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొండమల్లేపల్లి పట్టణం మహానగరాలకు ధీటుగా అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమని మహానగరాలలో ఉండే అన్ని సౌకర్యాలు ఇంచుమించుగా కొండమల్లేపల్లి పట్టణంలో లభించడం చాలా గొప్ప విషయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో టోయోటా మోటార్ కార్ షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వాహనాదారులకు సరసమైన ధరలకు కార్లు అందజేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, కొర్ర రాంసింగ్, గంధం సురేష్, సెల్స్ మార్కెటింగ్ వైస్ ప్రసిడెంట్ పాములపర్తి ప్రశాంత్, టికెయం ఫీల్డ్ సెల్స్ మేనేజర్ అవతార్ సింగ్, విష్ణుకాంత్ షోరూ మేనేజర్, బాలకృష్ణా రెడ్డి, నందు, ఇంతియాజ్,కోట్ల జగదీష్ పటేల్, నల్లగాసు విజయ్ యాదవ్, జగన్ నాయక్, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.శుక్రవారం సూర్యాపేట మండలంలోని రాయినిగూడెం,టేకుమట్లలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాయినిగూడెం-2 నుండి 4743.20 క్వింటాల్ ధాన్యం, టేకుమట్ల-2 కొనుగోలు కేంద్రం నుండి 6948.8 క్వింటాల్ ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకురావాలని అన్నారు.తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి మిల్లులకు



తరలించాలని నిర్వాహకులకు సూచించారు.గాలి దుమ్ము, ఆకాల వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర ఇన్చార్జ్ లు గౌతమి,ఫణిమా, సరిత తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండలంలోని గుడి తండాకు చెందిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ కుమారుడు అఖిల్ బాబు లావణ్యల వివాహ రిసిప్షన్ కార్యక్రమం శుక్రవారం ప్రేమ్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించటానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి వారికి సాదర స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. వారివెంట పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు. జనంసాక్షి @ కొండమల్లేపల్లి.

# ప్రత్యేక బడిబాట కార్యక్రమం





**భువనగిరి రూరల్, మే 9 (జనంసాక్షి)**
ప్రత్యేక బడిబాట కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే బడి ఈడు పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి అక్కడ ఉన్న పేద విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలప్రధానోపాధ్యాయులు మాట్లాడటం జరిగింది. తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను పొందవచ్చని, అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారని, ఆంగ్ల మాధ్యమం లో బోధన జరుగుతున్నదని, ప్రైవేట్ మోజులో పడి డబ్బులు వృథా చేసుకోవద్దని , డబ్బులు ఉన్నవారితో పోటీపడి అప్పులపాలు కాకుండా ఉండాలని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులు అయినటువంటిపాఠ్యపుస్తకాలు, వర్కు బుక్స్, రెండు జతల ఏకరూప దుస్తులు,చక్కటి మధ్యాహ్న భోజనం వారానికి మూడు రోజులు గుడ్డు మరియు రాగి జావా అందించే విషయం గురించి, అదేవిధంగా ఈ సంవత్సరం నుండి ఉచిత నోటు పుస్తకాలు కూడా ప్రభుత్వం అందించే విషయం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. కావున మీ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో AAPC చైర్మన్, అంగన్వాడీ టీచర్ గుండాల సత్య లక్ష్మి, గ్రామ ఆశ వర్కర్ చుక్క మల్లేశ్వరి , స్వయం సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## వేసవి సెలవుల్లో క్రికెట్ కోచింగ్‌ని సద్వినియోగం చేసుకోవాలి

### అమీన్ బాబా

**భువనగిరి టౌన్, మే 9 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణం లోని స్థానిక కాలేజీ గ్రౌండ్ లో ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్రికెట్ ను ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి అమీన్ బాబా గారు ముఖ్య అతిగా పాల్గున్ని ఈ సమ్మర్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్బంగా మొదటి రోజు దాదాపు 150 మంది విద్యార్థులు అప్లికేషన్ చేసుకున్నారని తెలిపారు.మరియు ఆసక్తిగలవారు సోమవారం రోజు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాతు విద్యార్థులు క్రీడారంగంలో ముందుకు రావలని తెలిపారు క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం. కోళ్ల గంగాధర్. రచ్చ శ్రీనివాస్. జిల్లా ఇంచార్జి.రావులసతీష్. అబోతు కేతాన్ తదితరులు పాల్గున్నారు



## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస మిల్క్ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దినదినాభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో ఏ వ్యాపారం ప్రారంభించిన ప్రజల నుండి ఆదరణ లభిస్తుందని అన్నారు.వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.యువత స్వయం ఉపాధితో రాణిస్తూ తోటి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొణతం సంతోష్ రెడ్డి, గుర్రం సందీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగా భవాని వీరమల్లు యాదవ్, గుర్రం శ్రీనివాసరెడ్డి,సంగిరెడ్డి లింగారెడ్డి, సంగిరెడ్డి జనార్దన్ రెడ్డి, బయ్యి మధు, మాజీ ఉపసర్పంచ్ పాముల సైదులు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ బీసీ సంక్షేమ సంఘం గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షుడు నియామకం

**హుజూర్ నగర్ రూరల్, మే 9 (జనంసాక్షి):**
మండలం పరిధిలోని గోపాలపురం గ్రామ బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడుగా, గ్రామానికి చెందిన కాల్వ వెంకటేశ్వర్లును, నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ భవన్ లో శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేసే కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో, కమిటీ నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు ప్రభుత్వం నుంచి అందవలసిన వాటాను సాధించేందుకు బీసీలంతా ఏకతాటిపై నడవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ ఉద్యమంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని దానిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ యువత కమిటీలు కూడా నిర్మాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, కర్నే కృష్ణ, ఓరుగంటి మధు, శెట్టి శ్రీనివాస్, క్రాంతి, బాలు, పారేపల్లి నరసింహారావు, తంగిళ్ళపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరాగా నిలుస్తున్న సీఎంఆర్ఎఫ్

### లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆసరాగా నిలుస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నేతృత్వంలో 19 లక్షల రూపాయల విలువైన 36 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు.అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని పంపిణి చేసినట్లు తెలిపారు.ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడమేగాక, ఎల్ఓసిలను పెద్ద సంఖ్యలో మంజూరు చేసి పేదలకు ఉపయోగపడే విధంగా చొరవ చూపుతుందన్నారు.ఇప్పటి వరకు సూర్యాపేట నియోజకవర్గంలో తమ ద్వారా రూ.70 లక్షలకు పైగా ఎల్ఓసి సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# సాక్షి ఎడిటర్ ఇంటి పై పోలీసుల దాడి దారుణం

### తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**భువనగిరి టౌన్, మే 9 (జనంసాక్షి)**
ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నగరంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి దారుణమని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా అన్నారు. పోలీసుల దాడిని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు జర్నలిస్ట్‌ల పై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయని,అక్రమ అరెస్టులతో పత్రికలు, జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని,ఎలాంటి నోటీసులు లేకుండా ఎడిటర్ ఇంటిపై పోలీసులు దాడులు చేయడం, రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛా ప్రకటనపై దాడి చేయడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్ప పత్రికలు, పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం దారుణ చర్య అన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సజావుద్దీన్ ,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,టి జె యు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

